**Andhra Pradesh State Council of Higher Education**
(A Statutory body of the Government of Andhra Pradesh)
Revised UG Syllabus under CBCS
(Implemented from Academic year 2020-21)
Progamme: Three year B.A.,

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నతవిద్యామండలి**
బి.ఏ తదితర ప్రోగ్రాములు (మూడు సంవత్సరాల వ్యవధి)
సి.బి.సి.ఎస్. పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక
2020-21 విద్యా సంవత్సరం నుంచి అమలు

## ప్రధాన విషయం: ప్రత్యేక తెలుగు (Special Telugu)

ఐదవ సెమిస్టర్‌కు సంబంధించిన నైపుణ్యాభివృద్ధి కోర్సులు (2022-23 విద్యా సంవత్సరం నుంచి)

అభ్యసఫలితాలు, ఆధారగ్రంథాలు/వ్యాసాలు, సహపాఠ్యకార్యక్రమాలు, ప్రశ్నాపత్ర నిర్మాణం, మాదిరిప్రశ్నాపత్రంతో కూడిన

**పాఠ్యప్రణాళిక**

**ఐదవ సెమిస్టర్-ఐచ్ఛికాంశాలు**

**(విద్యార్థులు క్రింద సూచించిన నాలుగు జతల్లో ఒక జతను పాఠ్యప్రణాళికగా ఎంపిక చేసుకోవలసి ఉంటుంది)**

| యూనివర్శిటీ కోడ్ | కోర్సు సంఖ్య 6 & 7 | కోర్సు పేరు | పీరియడ్స్ వారానికి | క్రెడిట్లు | మార్కులు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | అంతర్గత మార్కులు I.A-20 Field Work-5 | Semester End Exam |
| | 6A | తెలుగుభాషాస్వరూపం | 5 | 4 | 25 | 75 |
| | 7A | తెలుగు రచనారీతులు | 5 | 4 | 25 | 75 |
| | | | (లేదా) | | | |
| | 6B | లలితకళలు | 5 | 4 | 25 | 75 |
| | 7B | జానపదకళలు | 5 | 4 | 25 | 75 |
| | | | (లేదా) | | | |
| | 6C | మాధ్యమాలకు రచన | 5 | 4 | 25 | 75 |
| | 7C | అనువాదం | 5 | 4 | 25 | 75 |
| | | | (లేదా) | | | |
| | 6D | తెలుగు-బోధన పద్ధతులు | 5 | 4 | 25 | 75 |
| | 7D | వాచికాభివృద్ధి | 5 | 4 | 25 | 75 |

ఐదోసెమిస్టర్‌లో స్పెషల్ తెలుగుకు సంబంధించి, పైన పట్టికలో సూచించిన నాలుగు జతల పాఠ్యాంశాల్లో (6&7), విద్యార్థులు ఏదో ఒక జతను ఎంపిక చేసుకొని చదవవలసి వుంటుంది. అవి-6A మరియు 7A / 6B మరియు 7B / 6C మరియు 7C / 6D మరియు 7D - వీటిలో ఏదో ఒక జత ఎంపిక చేసుకోవాలి. ఈ జతలోని పాఠ్యాంశాలు విడగొట్టకుండా, కలిపే ఎంచుకోవాల్సి ఉంటుంది. ABCD అనే శీర్షిక విభజనకోసం చేసిందే కానీ, ప్రాధాన్యతాక్రమంలో చేసింది కాదు.

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సు (SECs) లకు సంబంధించిన ప్రధానలక్ష్యాల్లో ఒకటి - 'ఆ ప్రత్యేకాంశానికి సంబంధించిన నైపుణ్యాలను అందించడం.' ఈ పాఠ్యప్రణాళిక కూడా పాక్షికంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తయారుచేయబడింది. కాబట్టి, అధ్యాపకులు పాఠ్యప్రణాళికలో ఉద్దేశించిన నైపుణ్యశిక్షణను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందించే దృష్టితో బోధన చేయాల్సి ఉంటుంది.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు      సెమిస్టర్-5

## 6-A తెలుగు భాషా స్వరూపం

పీరియడ్లు : 75        క్రెడిట్లు : 4        మొత్తం మార్కులు : 75

---

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. తెలుగు వ్యాకరణ ప్రయోజనాలు
2. తెలుగు వ్యాకరణపరిభాష పట్ల అవగాహన
3. ప్రాచీన, ఆధునిక తెలుగులోని సంధులను,సమాసాలను తెలుసుకోవడం ద్వారా రచనానైపుణ్యాల అభివృద్ధి
4. క్రియావిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా తెలుగు క్రియారూపాల వైవిధ్యాన్ని గమనించడం
5. వాక్యవిజ్ఞానం ద్వారా మహాకవుల, రచయితల వాక్యనిర్మాణ రీతులను తెలుసుకోవడం.

◆ **పాఠ్యప్రణాళిక**        (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు : 15)

**యూనిట్: I** తెలుగు వ్యాకరణ పరిచయం        15 పీరియడ్లు

వ్యాకరణం- పరిచయం, ప్రయోజనాలు

వ్యాకరణ సంజ్ఞలు: అచ్చు, హల్లు, తత్సమము, తద్భవము, దేశ్యము, ఆచ్ఛికము, గ్రామ్యము అన్యదేశ్యం, వర్ణం-సవర్ణం, పదాంశం-సపదాంశం.

**యూనిట్-II** సంధి, సమాసం        15 పీరియడ్లు

తెలుగులో 'సంధి' స్వరూపం: ఆగమ, ఆదేశ, లోప సంధులు (బాలవ్యాకరణం సంధిపరిచ్ఛేదం)

ఆధునికభాషలో సంధి స్వరూపం

సమాసం: నిర్వచనం, సమాసం-స్వరూపం : సాంస్కృతికం, ఆచ్ఛికం, మిశ్రం

సమాసం-రకాలు: అవ్యయీభావ, తత్పురుష, కర్మధారయ, బహువ్రీహి, ద్వంద్వం (బాలవ్యాకరణం-సమాస పరిచ్ఛేదం);

ఆధునిక భాషలో సమాస స్వరూపం

**యూనిట్-III** క్రియావిజ్ఞానం        10 పీరియడ్లు

తెలుగు'క్రియా'రూపాలు-వైవిధ్యం; సకర్మక, అకర్మక, ప్రేరణార్థక క్రియలు;
సమాపక, అసమాపక క్రియలు,సంయుక్త క్రియలు;

ధాతువులకు క్రియారూపాలు నిర్మించడం: 'పాడు, పంచు, చేయు, అను, ఉండు'

**యూనిట్: IV** వాక్య విజ్ఞానం        10 పీరియడ్లు

వాక్యం-కారకం: నిర్వచనాలు; తెలుగు వాక్యస్వరూపం: సామాన్య, సంశ్లిష్ట, సంయుక్తవాక్యాలు;

వాక్య భేదాలు: నిశ్చయార్థక, ప్రశ్నార్థక, విధ్యర్థక, నిర్బంధార్థక, నిషేధార్థక, అనుమత్యర్థక,
సంభావనార్థక, సందేహార్థక, ప్రేరణార్థక, ప్రార్థనార్థక, ఆశీర్యర్థక క్రియలు.

**యూనిట్-V** వాక్యప్రయోగ రీతులు: ప్రాచీన, ఆధునిక ప్రయోగాలు 10 పీరియడ్లు

సమాన సన్నివేశంలో వివిధ కవుల వాక్యప్రయోగశైలులు : భేదసామ్యాలు

**I. ప్రాత:కాల, సంధ్యావర్ణనలు: ధూర్జటి-తిలక్**

ధూర్జటి: శ్రీకాళహస్తిమాహాత్మ్యము: ద్వితీయాశ్వాసం

ప్రాత:కాల వర్ణన : నిర్ణిద్ర పూర్వాద్రి .... అరుణ శోణాంశురాజి (138వ పద్యం)

సంధ్యావర్ణన : ప్రాగ్వధూమణి .... భానుబింబంబు గ్రుంకె. (128వ పద్యం)

తిలక్:'అమృతం కురిసిన రాత్రి'

ప్రాత:కాలవర్ణన: 'ప్రాత:కాలం' (4,5 పేజీలు)

సంధ్యావర్ణన : 'సంధ్య' (6వ పేజీ)

**II. సామాన్యుని వర్ణన: విశ్వనాథ- రావిశాస్త్రి**

విశ్వనాథ సత్యనారాయణ - పులుల సత్యాగ్రహం-పుటలు 20-22

(ఇట్లా ఉండగా ఆ ఊరికి పటేలు వచ్చినప్పుడు పట్వారీ రాడు... ఎలాగౌతుంది?)

రాచకొండ విశ్వనాథశాస్త్రి - అల్పజీవి - పుటలు 5-8

(సుబ్బయ్య సుందరుడు కాడు..... తర్వాత ఏమి జరిగిందో సుబ్బయ్యకు జ్ఞప్తి లేదు)

◆ **ఆధారగ్రంథాలు/ వ్యాసాలు**

1. బాలవ్యాకరణము - చిన్నయసూరి
2. ప్రౌఢ వ్యాకరణం - బహుజనపల్లి, సీతారామాచార్యులు
3. సంధి - కోరాడ రామకృష్ణయ్య
4. ఆంధ్రభాషా వికాసము - ఆచార్య గంటి జోగిసోమయాజి.
5. తెలుగుభాషాచరిత్ర - సం. భద్రిరాజు కృష్ణమూర్తి
6. ఆధునిక తెలుగుభాష:సంగ్రహవర్ణన- చేకూరి రామారావు, తెలుగుభాషాచరిత్ర-సం. భద్రిరాజు కృష్ణమూర్తి
7. తెలుగువాక్యం - చేకూరి రామారావు
8. అమృతం కురిసిన రాత్రి (మూడో కూర్పు) - దేవరకొండ బాలగంగాధర తిలక్, విశాలాంధ్ర ప్రచురణ
9. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్య కార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు, విద్యార్థులు తప్పనిసరిగా చేయాల్సిన పనులు :

1. అధ్యాపకులు :- విద్యార్థులకు తరగతిగదిలో ( అవసరమైతే ప్రత్యేక నిపుణుల ద్వారా) తెలుగు వ్యాకరణాంశాలపై అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. తెలుగుభాషపై సంస్కృతభాషా ప్రభావాన్ని తెలియజేస్తూ, వ్యాకరణంలోని సంజ్ఞ, సంధి, సమాస, క్రియ,వాక్యాది భేదాలపై శిక్షణ ఇవ్వాలి.

2. విద్యార్థులు:- విద్యార్థులు పై యూనిట్లలోని 'సంజ్ఞ,సంధి,సమాస,క్రియ,వాక్యాది విషయాలలో ఏదోఒక అంశం మీద క్షేత్రస్థాయిలో/ అంతర్జాలం ద్వారా వాడుకలో ఉన్న వాటిని పరిశీలించాలి. వాటిపై తమపరిశీలనను క్రోడీకరిస్తూ, స్వీయ దస్తూరీలో, పది పేజీలకు మించని ఒక 'నివేదిక'ను తయారుచేసి, అధ్యాపకుడికి సమర్పించాలి. ఉదా: 'పాడు, పంచు, చేయు, అను, ఉండు' ధాతువులకు క్రియారూపాలు నిర్మించడం-మొదలైనవి.

3. ఈ క్షేత్ర పరిశీలనా నివేదిక (Filedwork Report) కు 5 అంతర్గత మార్కులు.

4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:- ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు / తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు , విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

**◆ సూచించబడిన కార్యక్రమాలు**

(1) సంబంధిత రంగంలో నిపుణులచేత శిక్షణ ఇప్పించడం

(2) అసైన్‌మెంట్లు, సెమినార్ల నిర్వహణ

(3) బృందచర్చల ద్వారా వ్యాకరణరీతులపై ఆసక్తిని పెంపొందించడం

**◆ ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

**◆ మాదిరి ప్రశ్నాపత్రం**

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహసమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 5 మార్కులు**

1. తత్పురుష
2. అన్యదేశ్యాలు
3. వర్ణం-సవర్ణం
4. ఆచ్ఛికము
5. వ్యాకరణం
6. సంయుక్త క్రియలు
7. విధ్యర్థకం
8. విశ్వనాథవారి వాక్యప్రయోగ శైలి
9. తిలక్ ప్రాత:కాల వర్ణన
10. కారకం.

**II. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. 'పదాంశం - సపదాంశాలను' విశ్లేషించండి.

(లేదా)

'తత్సమ-తద్భవ-దేశ్యాలను' గురించి వ్రాయండి.

12. ఆదేశసంధులను గూర్చి వ్యాసం రాయండి.

(లేదా)

ఆధునికభాషలో సంధి స్వరూపాన్ని వివరించండి.

13. తెలుగు క్రియారూపాల వైవిధ్యాన్ని గురించి రాయండి.

(లేదా)

'ఉండు', 'చేయు' ధాతువులకు క్రియారూపాలను గుర్తించండి.

14. తెలుగు వాక్యస్వరూపాన్ని గూర్చి విశ్లేషణాత్మక వ్యాసం రాయండి.

(లేదా)

వాక్యభేదాలను గురించి రాయండి.

15. 'ధూర్జటి-తిలక్' కవుల వాక్యశైలుల మధ్య భేదసామ్యాలను గురించి వివరించండి.

(లేదా)

సామాన్యుని వర్ణనలో 'విశ్వనాథ-రావిశాస్త్రి' చూపించిన వాక్యప్రయోగవైవిధ్యాన్ని తెలపండి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

## 7-A తెలుగు రచనారీతులు

పీరియడ్లు : 75 క్రెడిట్లు : 4 మొత్తం మార్కులు : 75

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1 వివిధ రంగాలలోని తెలుగు రచనారీతులపై ప్రాథమిక అవగాహన

2. అనువాద రంగంలో, ముద్రణా మాధ్యమరంగంలోని రచనారీతులను తెలుసుకోవడం

3. ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల లోని రచనావిధానాలను అవగాహన

4. భాషలోని అర్థపరిణామ, ధ్వనిపరిణామాలు, అన్యదేశ్యాలపై అవగాహన

5. సృజనరంగంలోని ప్రధాన ప్రక్రియల రచనావిధానాలను తెలుసుకోవడం.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు : 15)

**యూనిట్-I** తెలుగు రచనారీతులు-పరిచయం 10 పీరియడ్లు

తెలుగు రచనా రీతులు- అనువాదరంగం, ముద్రణ-ప్రసార-సామాజిక మాధ్యమ రంగాలు: ప్రాథమిక అవగాహన

అనువాదరంగం: నిఘంటువులు, పారిభాషిక పదకోశాలు, అనువాద రచనావిధానాలు

ముద్రాణామాధ్యమరంగం: వార్తా రచన, శీర్షికారచన, సంపాదకీయాలు, సమీక్షలు, పత్రికారచనా విధానాలు

**యూనిట్-II** తెలుగు-రచనారీతులు-ప్రసార, సామాజిక మాధ్యమాలు 15 పీరియడ్లు

ప్రసారమాధ్యమరంగం: రేడియో రచన, టెలివిజన్ రచన, సినిమా రచనా విధానాలు

సామాజిక మాధ్యమరంగం: వెబ్‌సైట్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్, బ్లాగ్-రచనావిధానాలు

**యూనిట్-III** అర్థపరిణామ, ధ్వనిపరిణామ రీతులు 10 పీరియడ్లు

అర్థపరిణామం: కారణాలు, రకాలు; తెలుగులో అర్థపరిణామం

ధ్వని పరిణామం: కారణాలు, రకాలు, తెలుగులో ధ్వనుల మార్పులు

**యూనిట్-IV** మాండలిక విజ్ఞానం 10 పీరియడ్లు

మాండలికం: నిర్వచనం, స్వరూపం, భేదాలు; మాండలికాలు-కారణాలు, ప్రయోజనాలు, రకాలు; తెలుగు మాండలికాల గుర్తింపు; శిష్టభాష-ప్రామాణిక భాష.

**యూనిట్-V** సృజనరంగంలో తెలుగు 15 పీరియడ్లు

'కవిత, కథ, వ్యాసం, 'నాటకం-నాటిక-ఏకాంకిక', ప్రకటన, పాట- పరిచయం

'ప్రకటన: ముద్రణ రంగం, ప్రసార మాధ్యామాలు; ప్రకటన రచన, విషయసేకరణ-కూర్పు, కంపోజింగ్, వ్యాఖ్యానం (యాంకరింగ్), పాట (సినిమా, లలితసంగీతం; జానపద, మాండలిక గేయాలు) - రచనా విధానం: పరిచయం

◆ **ఆధారగ్రంథాలు వ్యాసాలు**

1. తెలుగు మాండలికాలు: ప్రమాణ భాష (వ్యాసం) – ఆచార్య భద్రిరాజుకృష్ణమూర్తి సం. తెలుగుభాషా చరిత్ర
2. ఆంధ్రభాషా వికాసము – ఆచార్య గంటి జోగిసోమయాజి
3. తెలుగు భాషా వికాసం – డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
4. అనువాద పాఠాలు – బూదరాజు రాధాకృష్ణ
5. తెలుగు మౌలికాంశాలు: భాషా నైపుణ్యాలు – డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
6. మాధ్యమాల రచన – డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
7. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్య కార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు, విద్యార్థులు తప్పనసరిగా చేయాల్సిన పనులు :

1. అధ్యాపకులు:– తరగతిగదిలో (అవసరమైతే ప్రత్యేకనిపుణుల ద్వారా) అధ్యాపకులు విద్యార్థులకు తెలుగు రచనారీతులను గురించి నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. ఉదా. అనువాదరంగం, ముద్రణా మాధ్యమరంగం, ప్రసార మాధ్యమ, సామాజిక మాధ్యమ రంగాలు–రచనా విధానాలు; సృజన రంగంలోని ప్రక్రియల్లో రచనావిధానాలు.
2. విద్యార్థులు:– విద్యార్థులు పైన తెలిపిన 'అనువాదరంగం, ముద్రణా మాధ్యమరంగం, ప్రసార మాధ్యమ, సామాజిక మాధ్యమ రంగాలు–రచనా విధానాల నుండి గానీ, సృజనరంగంలోని ప్రక్రియల్లో రచనావిధానాల నుండి గాని ఏదోఒక అంశాన్ని ఎన్నుకొని, పరిశీలించాలి. తమ విశ్లేషణను క్రోడీకరిస్తూ, స్వీయ దస్తూరీలో, పదిపేజీలకు మించకుండా 'పరిశీలనా నివేదిక' రూపొందించి అధ్యాపకుడికి సమర్పించాలి.
3. ఈ క్షేత్రపరిశీలనా నివేదికకు (Filedwork Report) 5 అంతర్గతమార్కులు.
4. క్షేత్రపరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు / తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు , విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. సంబంధితరంగంలో రచనా నిపుణులచేత శిక్షణ ఇప్పించడం.
2. అసైన్‌మెంట్లు సెమినార్ల నిర్వహణ
3. బృందచర్చల ద్వారా విద్యార్థులను రచనారీతులపై అభిరుచిని కలిగించడం.
4. అంతర్జాల వేదికల ద్వారా రచనా రీతుల పరిశీలన

◆ **ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానాలు రాయండి.** **5×5=25 మా.**

1. తెలుగు మాండలికాలు
2. ప్రమాణ భాష
3. అర్థపరిణామం
4. శిష్ట భాష
5. అనువాద రచన
6. సంపాదకీయాలు
7. టెలివిజన్ రచన
8. వీడియో నేపథ్య రచన
9. కవితా రచనావిధానం
10. వ్యాఖ్యాన (యాంకరింగ్) రచన.

**II. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు.**

11. అనువాదరంగ ప్రాధాన్యాన్ని వివరిస్తూ, అనువాద రచనావిధానాన్ని గూర్చి రాయండి.

(లేదా)

పత్రికా రచనా విధానాలను సమీక్షించండి.

12. ప్రసారమాధ్యమ రచనారీతులను గురించి వ్రాయండి.

(లేదా)

సామాజిక మాధ్యమ రచనా విధానాన్ని వివరించండి.

13. అర్థపరిణామరీతులను విశ్లేషించండి.

(లేదా)

తెలుగులో ధ్వనుల మార్పులను గురించి రాయండి.

14. మాండలిక స్వరూప స్వభావాలను వివరించండి.

(లేదా)

మాండలికాలకు కారణాలను వివరిస్తూ, తెలుగు మాండలికాలను గూర్చి రాయండి.

15. 'నాటకం–నాటిక–ఏకాంకిక' రచనా విధానాలను సమీక్షించండి.

(లేదా)

'ప్రకటన, విషయసేకరణ–కూర్పు, పాట'–రచనా విధానాలను గురించి రాయండి.

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

### 6-B లలితకళలు

పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. కళల ప్రాధాన్యాన్ని, లలిత కళల్లోని సౌందర్యాన్ని గ్రహించడం
2. తెలుగు పాలకుల కళాభిరుచిని తెలుసుకోవడం; భారతీయ శిల్పకళల పట్ల, చిత్రకళల పట్ల అవగాహన
3. భారతీయ సంగీత రీతుల విశిష్టతను తెలుసుకోవడం; నాట్య-నృత్త-నృత్యాంశాలపై అభిరుచిని వృద్ధి చేసుకోవడం
4. లలితకళల్లో కవిత్వ ప్రాధాన్యాన్ని గుర్తించి, సృజనరీతులపట్ల అభిరుచి పెంచుకోవడం
5. తెలుగు వాగ్గేయకారుల గేయాల ప్రాధాన్యాల గుర్తింపు ;'సంకీర్తన-పద-కృతుల' పై అవగాహన.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు : 15)

**యూనిట్-I** కళలు — 10 పీరియడ్లు

కళలు-నిర్వచనం, ఉత్పత్తి వికాసాలు; కళలు-వర్గీకరణ; లలితకళలు-ప్రత్యేకత

**యూనిట్-II** శిల్పం, చిత్రలేఖనం — 15 పీరియడ్లు

భారతీయ శిల్పకళ, చిత్రకళలు-ప్రాథమిక అవగాహన;

తెలుగువారి శిల్పకళారీతులు:

రామప్పదేవాలయం (కాకతీయులు) లేపాక్షి ఆలయాలు, హంపీ హజారా రామాలయం(విజయనగర రాజులు);

తెలుగు వారి ఆధునిక కళారీతులు- దామెర్ల రామారావు, బాపు, పి.టి.రెడ్డి.

**యూనిట్-III** సంగీతం, నాట్యం — 15 పీరియడ్లు

భారతీయ సంగీత సంప్రదాయాలు - హిందూస్థానీ, కర్ణాటక

తెలుగులో లలితగీతాలు, సంకీర్తనలు

నాట్యం-సమాహార కళ, తెలుగు నాట్య రీతులు-కూచిపూడి, ఆంధ్రనాట్యం, పేరిణి.

**యూనిట్-IV** సాహిత్యం-కవిత్వం — 10 పీరియడ్లు

సాహిత్య రూపాలు- కవిత్వం; కవిత్వం-ప్రాచ్య, పాశ్చాత్యుల నిర్వచనాలు; లలితకళల్లో కవిత్వ స్థానం

కవిత్వం-భేదాలు: పద్యకవిత్వం, వచనకవిత్వం

**యూనిట్-V** సంప్రదాయ గేయసాహిత్యం-వాగ్గేయకారులు — 10 పీరియడ్లు

సంప్రదాయ గేయసాహిత్యం-పరిచయం, విభాగాలు

వాగ్గేయకారుల సాహిత్యం-అవగాహన: 'అన్నమయ్య త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు'

"సంకీర్తన - కీర్తన-పదం-కృతి" - ప్రక్రియలు: అవగాహన

◆ **ఆధారగ్రంథాలు/వ్యాసాలు**

1. మన ప్రాచీన కళలు, పుట్టుపూర్వోత్తరాలు – ఎల్లోరా
2. లలిత కళలు, వికసన చరిత్ర – తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ
3. సంగీత, వాద్య నిర్మాణ కేంద్రం (వ్యాసం) – మనవి మాటలు : తిరుమల రామచంద్ర
4. త్యాగయ్య కీర్తన సంపద (వ్యాసం) – మనవి మాటలు : తిరుమల రామచంద్ర
5. ఆధునిక చిత్రకళ–ప్రజాసామాన్యం (వ్యాసం)– మనవి మాటలు : తిరుమల రామచంద్ర
6. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం)– ఆచార్య జి.నాగయ్య
7. లలితకళా విలాసం – డా॥ మూల మల్లికార్జునరెడ్డి
8. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్య కార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు, విద్యార్థులు తప్పనిసరిగా చేయాల్సిన పనులు:

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే సంస్థల సందర్శన ద్వారా) 'కళాకారుల, కళల,కళారంగాల' లోని అంశాలపై అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. ఉదా. శిల్పకళ, చిత్రకళ, లలితగీతాలు, కవిత్వం, గేయసాహిత్యం–అనే అంశాలలోని విశేషాలు, రకాలు, స్థలకాలాలు, పరిణామవికాసాలు, మేటి కళాకారులు తదితర విషయాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలి.
2. విద్యార్థులు:– విద్యార్థులు లలితకళల్లోని 'శిల్పకళ, చిత్రకళ, లలితగీతాలు, కవిత్వం, గేయసాహిత్యం' మొదలైన ఐదు అంశాల్లో ఏదో ఒక అంశానికి సంబంధించిన విషయాన్ని, 'క్షేత్ర/అంతర్జాల పరిశీలన'కు ఎంచుకోవాలి. తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ, స్వీయదస్తూరీతో ఒక నివేదిక తయారుచేసి, అధ్యాపకుడికి సమర్పించాలి.
3. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) కు విద్యార్థికి 5 అంతర్గత మార్కులు
4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు**

1. సంబంధిత రంగాల్లో నిపుణులచేత శిక్షణ ఇప్పించడం.
2. అసైన్‌మెంట్లు, సెమినార్లు, నిర్వహణ
3. బృందచర్చలు నిర్వహించడం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడం
4. సంబంధిత అంశాలను అంతర్జాల వేదిక ద్వారా ప్రదర్శించడం.

◆ **ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

## ◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానాలు రాయండి** **5×5=25 మా.**

1. కళలు–నిర్వచనం
2. లలితకళలు – ప్రత్యేకత
3. చిత్రకళలు
4. బాపు
5. లలితగీతాలు
6. కూచిపూడి నృత్యం.
7. వచన కవిత్వం
8. కవిత్వం
9. అన్నమయ్య సంకీర్తనలు
10. 'కృతి'–విశిష్టత

**II. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. కళల ఉత్పత్తి, వికాసాలను సమీక్షించండి.

(లేదా)

కళలను వర్గీకరించి, వివరించండి.

12. తెలుగు వారి శిల్పకళా వైభవాన్ని గూర్చి రాయండి.

(లేదా)

ఆధునిక తెలుగు కళారీతులను వివరిస్తూ బాపు, పి.టి.రెడ్డిల గురించి రాయండి.

13. భారతీయ సంగీత సాంప్రదాయాలను గూర్చి వివరించండి.

(లేదా)

నాట్యాన్ని నిర్వచిస్తూ, తెలుగు వారి నాట్యరీతులను గురించి రాయండి.

14. కవిత్వాన్ని నిర్వచిస్తూ, లలితకళల్లో కవిత్వస్థానాన్ని నిర్ణయించండి.

(లేదా)

కవిత్వ ప్రక్రియలోని ప్రధాన భేదాలను గురించి విశ్లేషించండి.

15. క్షేత్రయ్య–త్యాగయ్య –రామదాసు ల ప్రదిద్ధ గేయసాహిత్యాన్ని పరిశీలించండి.

(లేదా)

'సంకీర్తన–కీర్తన పదం– కృతి' – ప్రక్రియల భేదసాదృశ్యాలను వివరించండి.

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు  సెమిస్టర్-5

### 7-B జానపద కళలు

పీరియడ్లు : 75  క్రెడిట్లు : 4  మొత్తం మార్కులు : 75

---

◆**అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. విద్యార్థులు జానపదవిజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన
2. జానపద సాహిత్యాన్ని, దాని ప్రాధాన్యాన్ని, విశిష్టతను తెలుసుకోవడం
3. జానపద భాషాసంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన చేసుకోవడం
4. జానపద ప్రదర్శనకళలైన యక్షగానం, బుర్రకథ మొదలైన ప్రక్రియలను గూర్చి అవగాహన
5. మన గ్రామాల జాతీయ సంపదగా జానపదగేయాలను గుర్తిస్తూ, వాటిని పాడే విధానాన్ని గమనించడం

◆ **పాఠ్యప్రణాళిక**  మొత్తం పీరియడ్లు - 75; బోధన: 60; శిక్షణ/ఇతరాలు:15

**యూనిట్-I** జానపద విజ్ఞానం: పరిచయం  10 పీరియడ్లు

జానపదవిజ్ఞానం: పరిచయం, వర్గీకరణ (శాఖలు), ప్రయోజనాలు, ఆవశ్యకత

జానపద విజ్ఞానం పై ప్రాచ్య,పాశ్చాత్యుల కృషి

**యూనిట్-II** జానపద సాహిత్యం: పరిచయం  15 పీరియడ్లు

జానపద గేయం, కథాగేయాలు: లక్షణాలు-పరిచయం

జానపద గద్యం: కథలు, పురాణాలు, ఐతిహ్యాలు : పరిచయం

**యూనిట్-III** జానపదుల భాష, సంస్కృతి  10 పీరియడ్లు

జానపదుల భాష సంస్కృతి: ఆహారం, దుస్తులు, వేషభాషలు, నమ్మకాలు, పండుగలు, వైద్యం.

**యూనిట్-IV** జానపద కళలు  15 పీరియడ్లు

జానపద కళలు- పరిచయం

తెలుగు వారి కళారూపాలు: తోలుబొమ్మలాటలు, యక్షగానం, బుర్రకథ, హరికథ, ఒగ్గుకథ,

జానపదనాటకం (పద్యనాటకం-రంగస్థల పద్యాలు: పరిచయం)

జానపద నృత్యాలు : కోలాటం, భజనలు, థింసా-గొరవ నృత్యాలు, చిందుభాగవతం

**యూనిట్-V** జానపద గేయాలు  10 పీరియడ్లు

జానపద గేయం: నిర్వచనం, లక్షణాలు, వైశిష్ట్యం

గేయం-గీతం,పాట,పదం,జావళీలు; జానపద గేయాలు-విభజన; జానపద బాణీలు, పాడే విధానం

జానపద గాయకులు - రకాలు:

పిచ్చుకకుంట్లు, శారదకాండ్రు, బైండ్లవారు, వీరముష్టివారు, గొల్లసుద్దులు, జంగములు, దాసరివారు

◆ **ఆధార గ్రంథాలు/ వ్యాసాలు**

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం – ఆచార్య ఆర్.వి.యస్. సుందరం
2. తెలుగు జానపద గేయసాహిత్యం – ఆచార్య బిరుదురాజు రామరాజు
3. జానపద విజ్ఞానాధ్యయనం – ఆచార్య జి.యస్.మోహన్
4. తెలుగు జానపద గేయగాథలు – ఆచార్య నాయని కృష్ణకుమారి
5. 'జానపదుల భాషా సారస్వతములు' వ్యాసం – డా॥ పాలెం వేణుగోపాల్ (భావవీణ ప్రచురణ,జూన్ 2020)
6. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్య కార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు, విద్యార్థులు కలిసి తప్పనిసరిగా చేయాల్సిన పనులు:

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే క్షేత్రపర్యటన ద్వారా) 'జానపద సాహిత్యం, భాష, సంస్కృతి, జానపదకళలు, జానపదగేయాలు–అందులోని రకాలు, పరిణామ వికాసాలు, జానపద కళాకారులు–తదితర అంశాల్లో అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి.స్థానిక పల్లెపాటలను, పండుగ పాటలను విద్యార్థులచేత సేకరింపజేసి, పాడించవచ్చు.
2. విద్యార్థులు:– విద్యార్థులు పైన తెలిపిన 'జానపద సాహిత్యం, భాష, సంస్కృతి, జానపదకళలు, జానపదగేయాలు–అందులోని రకాలు, పరిణామ వికాసాలు, జానపద కళాకారులు–తదితర అంశాల్లో ఏదైనా ఒక విషయాన్ని క్షేత్ర పరిశీలనకు ఎంచుకోవాలి. తమ విశ్లేషణను క్రోడీకరిస్తూ, స్వీయదస్తూరీలో, పది పేజీలకు మించని ఒక నివేదికను తయారుచేసి, అధ్యాపకునికి సమర్పించాలి.
3. 'క్షేత్రపరిశీలనా నివేదిక (Fieldwork Report) విద్యార్థికి 5 అంతర్గత మార్కులు
4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు / తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు , విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు**

1. సంబంధిత కళారూపాల్లోని నిపుణులచేత ప్రదర్శనలు ఇప్పించడం.
2. అసైన్‌మెంట్లు, సెమినార్ల నిర్వహణ
3. బృందచర్చల ద్వారా విద్యార్థులను జానపద కళారంగాల వైపు ప్రోత్సహించడం
4. సంబంధిత అంశాలను అంతర్జాల వేదిక ద్వారా ప్రదర్శించడం.

◆ **ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I.** క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానాలు రాయండి **5×5=25 మా.**

| | |
|---|---|
| 1. జానపదవిజ్ఞానం | 2. జె.ఎ.బోయల్ |
| 3. కథా గేయాలు లక్షణాలు | 4. ఐతిహ్యాలు |
| 5. జానపదుల సంస్కృతి | 6. జానపదుల వేషభాషలు |
| 7. యక్షగానం | 8. చిందుభాగవతం |
| 9. జానపద గేయం నిర్వచనం | 10. పిచ్చుకకుంట్లు |

**II.** క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు **10** మార్కులు

11. జానపద విజ్ఞానాన్ని వర్గీకరించి, వివరించండి.

(లేదా)

జానపద విజ్ఞానంపై ప్రాచ్యపాశ్చాత్యుల కృషిని గురించి రాయండి.

12. జానపద సాహిత్యాన్ని పరిచయం చేస్తూ, కథాగేయాల ప్రాధాన్యాన్ని గురించి చర్చించండి.

(లేదా)

జానపద గద్యకథనాలపై విమర్శనాత్మక వ్యాసం రాయండి.

13. జానపదుల భాష పై విమర్శనాత్మక వ్యాసం రాయండి.

(లేదా)

జానపదసంస్కృతి పై ప్రత్యేక వ్యాసం రాయండి.

14. జానపద కళలను పరిచయం చేస్తూ, బుర్రకథ, ఒగ్గు కథలను గురించి రాయండి.

(లేదా)

జానపద నృత్యాలను వివరిస్తూ కోలాటం గురించి రాయండి.

15. జానపదగేయాల విశిష్టతను వివరించండి.

(లేదా)

జానపద గాయకులను గూర్చి ప్రత్యేక వ్యాసం రాయండి.

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

## 6-C మాధ్యమాలకు రచన

| పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75 |
|---|---|---|

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. మాధ్యమాల్లోని విస్తృతి, ప్రయోజనాలపై అవగాహన
2. పత్రికా సంపాదకులుగా వివిధ రకాల రచనాంశాల్లో రాణించగలగడం
3. ముద్రణ, ప్రసారమాధ్యమ రంగాల్లోని అవకాశాలను, ప్రాధాన్యాన్ని గమనించడం
4. ప్రసార మాధ్యమాల్లోని రచనల తీరుతెన్నులను గుర్తించడం
5. ప్రసారమాధ్యమాలకు రచనలు చేసే నైపుణ్యాన్ని సంపాదించగలగడం.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు:15)

**యూనిట్-I:** 'మాధ్యమాలు'-పరిచయం 10 పీరియడ్లు

'మాధ్యమాలు'-నిర్వచనం, రకాలు; మాధ్యమాల్లో భాషా ప్రయోగం

మాధ్యమాల విస్తృతి, ప్రాధాన్యత; మాధ్యమాలు-చట్టాలు; మాధ్యమాలు-ఉపాధి అవకాశాలు

**యూనిట్-II:** ముద్రణామాధ్యమం-పరిచయం 10 పీరియడ్లు

వివిధ రకాల పత్రికలు - పరిశీలన

పత్రికా భాష-శైలి, వైవిధ్యం; పత్రికారచన- భాషాపరమైన మెళకువలు

**యూనిట్-III:** ముద్రణా మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి 15 పీరియడ్లు

పత్రికలు: వార్తా రచన; శీర్షికా రచన; వార్తల సంక్షిప్తీకరణ, విపులీకరణ; సంపాదకీయాలు;

పుస్తక సమీక్షలు, ఇంటర్వ్యూలు, నివేదికలు, ప్రకటనలు, కరపత్రాల రచన; విరామ చిహ్నాలు-అవగాహన,

**యూనిట్-IV:** ప్రసార మాధ్యమం -పరిచయం 10 పీరియడ్లు

ప్రసార మాధ్యమాలు-విస్తృతి, ప్రయోజనాలు

ప్రసారమాధ్యమాల్లో కార్యక్రమాల నిర్వహణ-తీరుతెన్నులు

ప్రసార మాధ్యమాల్లోని వివిధ రచనలు- పరిశీలన, అవగాహన

**యూనిట్-V** ప్రసార మాధ్యమం-నైపుణ్యాభివృద్ధి 15 పీరియడ్లు

స్క్రిప్ట్ రచన, కెమెరా రచన, డ్రాఫ్టు రచన, వార్తా రచనా విధానాలు

వాణిజ్య ప్రకటనలు, ఇంటర్వ్యూలు, ప్రత్యక్షప్రసారాలు, డాక్యుమెంటరీలు-రచనా విధానాలు

రేడియో రచన, టెలివిజన్ రచన, డిజిటల్ వేదికలు -రచనా విధానం

◆ ఆధార గ్రంథాలు/ వ్యాసాలు

1. తెలుగు జర్నలిజం – బూదరాజు రాధాకృష్ణ
2. తెలుగు జర్నలిజం – దుర్గం రవీందర్
3. తెలుగు–మౌలిక భావనలు – డా॥బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
4. మాధ్యమాలకు రచన – డా॥ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
5. కమ్యూనికేషన్ సిద్ధాంత పరిచయం, పత్రికల చరిత్ర–పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం ప్రచురణ
6. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్య కార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు, విద్యార్థులు కలసి తప్పనిసరిగా చేయాల్సిన పనులు:

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే క్షేత్రపర్యటన ద్వారా) మాధ్యమాలకు సంబంధించిన అంశాల రచనావిధానాలపై అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి.
   ఉదా. పత్రికా రచన, రేడియో రచన, టెలివిజన్ రచన, డిజిటల్ వేదికలకు రచన–మొదలైనవి.
2. విద్యార్థులు:– విద్యార్థులు పైన తెలిపిన 'పత్రికా రచన, రేడియో రచన, టెలివిజన్ రచన, డిజిటల్ వేదికలకు రచన' మొదలైన అంశాల్లో ఒక అంశాన్ని ఎంచుకొని, పరిశీలించాలి. తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ, స్వీయదస్తూరిలో, పదిపేజీలకు మించకుండా 'నివేదిక'ను తయారుచేసి, అధ్యాపకునికి సమర్పించాలి.
3. క్షేత్రపరిశీలనా నివేదికకు (Fieldwork Report) 5 అంతర్గత మార్కులు
4. క్షేత్రపరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/ తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు**

1. సంబంధిత రంగంలో నిపుణలను రప్పించి, వారిచేత శిక్షణ ఇప్పించడం / అతిథి ఉపన్యాసాలు.
2. సెమినార్లు, అసైన్‌మెంట్లు నిర్వహణ
3. బృందచర్చల ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి కలిగిన వారిని గుర్తించి వారిచేత కార్యక్రమాలను నిర్వహించడం.
4. సంబంధిత అంశాలను అంతర్జాల వేదికల ద్వారా ప్రదర్శింపజేయడం

◆ **ప్రశ్నాపత్ర నిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానాలు రాయండి ప్రతి ప్రశ్నకు** 5 మార్కులు. 5×5= 25 మా.

1. మాధ్యమాలు–నిర్వచనం
2. మాధ్యమాలు–ఉపాధి అవకాశాలు
3. పత్రికాభాష
4. ప్రసిద్ధ తెలుగు పత్రికలు
5. వార్తా రచన
6. కరపత్ర రచన
7. ప్రసారమాధ్యమాలు
8. ప్రసారమాధ్యమాలు– ప్రయోజనాలు
9. డాక్యుమెంటరీ రచనా విధానం
10. డిజిటల్ వేదికలు–రచనా విధానం

**II. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. మాధ్యమాల విస్తృతిని వివరిస్తూ, వాటి ప్రాధాన్యతను గురించి రాయండి.

(లేదా)

మాధ్యమాల్లోని భాషా ప్రయోగాన్ని వివరిస్తూ, మాధ్యమాల చట్టాలను గురించి రాయండి.

12. పత్రికా భాష శైలి, వైవిధ్యాలను గురించి రాయండి.

(లేదా)

పత్రికా రచనను వివరిస్తూ, అందులోని భాషాపరమైన మెళకువలను వివరించండి.

13. వార్తారచనలోని మెళకువలను వివరిస్తూ, సంపాదకీయాలను గురించి వ్యాసం రాయండి.

(లేదా)

"ఇంటర్వ్యూలు, నివేదికలు, ప్రకటనలు"–రచనా విధానాన్ని వివరించండి.

14. ప్రసారమాధ్యమాల విస్తృతిని, ప్రయోజనాలను సమీక్షించండి.

(లేదా)

ప్రసారమాధ్యమాల్లోని ఏవేని రెండు కార్యక్రమాల నిర్వహణ తీరుతెన్నులను వివరించండి.

15. డిజిటల్ వేదికల రచనావిధానాన్ని గురించి ఒక వ్యాసం రాయండి.

(లేదా)

స్క్రిప్ట్ మరియు కెమెరా రచనను గురించి వివరించండి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు     సెమిస్టర్-5

## 7-C అనువాదం

| పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75 |
|---|---|---|

◆ **అభ్యసన ఫలితాలు**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషాతత్వాన్ని, ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ, అనువాద అవసరాన్ని తెలుసుకోవడం
2. అనువాదకుని లక్షణాలను గూర్చి అవగాహన
3. అనువాదరంగంలో నైపుణ్యాన్ని సంపాదించగలగడం
4. భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలను తెలుసుకోగలగడం
5. అనువాదవృత్తిలో స్థిరపడడానికి అవసరమయ్యే నైపుణ్యాలను, సృజన-ప్రసారమాధ్యమరంగాల్లో ఉపాధి అవకాశాలను గురించి తెలుసుకోగలగడం.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు:15)

**యూనిట్-I** అనువాదం — 10 పీరియడ్లు

అనువాదం-నిర్వచనం, స్వరూప స్వభావాలు; అనువాదం-ఆవశ్యకత

అనువాద ప్రమాణాలు; అనువాదం శాస్త్రమా? కళా?

వివిధ రకాల అనువాదాలు (మూలవిధేయానువాదం,స్వేచ్ఛానువాదం, నుడికారపు అనువాదం, యాంత్రిక అనువాదం)

**యూనిట్-II** అనువాదకుడు — 10 పీరియడ్లు

అనువాదకుడు-లక్షణాలు, రకాలు; అనువాద సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు

తెలుగులో ప్రసిద్ధ అనువాద గ్రంథాలు, వాటి అనువాదకులు-సమీక్ష.

**యూనిట్-III** వ్యావహారిక భాషలో అనువాద ప్రాధాన్యం — 15 పీరియడ్లు

గ్రాంథిక, వ్యావహారిక భాషోద్యమాలు-నేపథ్యం

వ్యావహారిక భాషోద్యమానికి గిడుగు, గురజాడల కృషి

అనువాదంలో వ్యావహారిక భాష-వ్యక్తీకరణ విధానాలు

**యూనిట్-IV** అధికారభాషగా తెలుగు-అనువాద ప్రాధాన్యం — 15 పీరియడ్లు

మాతృభాష, పాలనాభాష, అధికారభాషగా తెలుగు-రాష్ట్ర పాలనా యంత్రాంగంలో జరిగిన, జరుగుతున్న కృషి

తెలుగు అనువాదం-"అధికారపత్రాలు, ఉత్తర్వులు, మార్గదర్శకాలు,ఉత్తరాలు"

**యూనిట్-V** అనువాద రచన-ఆవశ్యకత — 10 పీరియడ్లు

ప్రపంచీకరణ నేపథ్యంలో అనువాదాల ప్రాధాన్యం

విద్యార్థులను వివిధ రంగాల్లో అనువాదకులుగా రాణించడానికి అవసరమయ్యే సూచనలు

భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకునే మార్గాలు.

◆ **ఆధార గ్రంథాలు/వ్యాసాలు**

1. అనువాద సమస్యలు – రాచమల్లు రామచంద్రరెడ్డి
2. అనువాద పద్ధతులు, ఆచరణ సమస్యలు – చేకూరి రామారావు 'భాషాంతరంగం', పుటలు 130–146, తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ
3. అనువాద సిద్ధాంతాలు – డా॥ ఎస్. అక్కిరెడ్డి
4. అనువాద పాఠాలు – బూదరాజు రాధాకృష్ణ
5. అధికార భాషగా తెలుగు – సి. ధర్మారావు
6. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్యకార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపక, విద్యార్థులు చేయవలసిన తప్పనిసరి పనులు

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతి గదిలో (అవసరమైతే సంస్థాగత సందర్శనల ద్వారా) అనువాదం చేయడంలో అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. ఉదా. చిన్నవ్యాసాలు, ప్రకటనలు, ఉత్తర్వులు, వార్తలు, మార్గదర్శకాలు, ఉత్తరాలు మొదలైనవి.
2. విద్యార్థులు:–విద్యార్థులు ఏవైనా వార్తాపత్రికలు/అంతర్జాలం/అనువాద గ్రంథాలలోని అనువాదాలను పరిశీలించాలి. తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ, పది పేజీలకు మించని ఒక 'నివేదిక'ను స్వీయదస్తూరీలో తయారుచేసి, అధ్యాపకుడికి సమర్పించాలి.
3. 'క్షేత్ర పరిశీలనా నివేదిక' (Fieldwork Report) కు 5 అంతర్గత మార్కులు
4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/తరగతి/క్రమసంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు**

1. సంబంధిత రంగంలో నిపుణులచేత శిక్షణ ఇప్పించడం
2. అసైన్‌మెంట్లు, సెమినార్ల నిర్వహణ
3. బృంద చర్చలు నిర్వహిస్తూ, విద్యార్థులను ప్రోత్సహించడం
4. సంబంధిత అంశాలను అంతర్జాల వేదిక ద్వారా ప్రదర్శించడం

◆ **ప్రశ్నాపత్ర నిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానాలు రాయండి.**

**పదవ ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం రాయాలి. ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.**

1. అనువాదం–అవశ్యకత
2. అనువాద ప్రమాణాలు
3. అనువాదం–భాషా సమస్యలు
4. అనువాదకుడు–లక్షణాలు
5. గ్రాంథిక భాషావాదం
6. వ్యావహారిక భాషావాదం
7. అధికార భాషగా తెలుగు
8. అనువాద పద్ధతులు
9. అనువాదాలు–ప్రాధాన్యం
10. క్రింది అంశాన్ని తెలుగులోకి అనువదించండి

Insccription of Chalukyas of Kalyana king Vikramaditya VI

This office received photograph of this inscritpion engrave on a slab found in the field of Kurnool District, Andhra Pradesh. It is written in Kannada Language and characters, dated in Chalukya Vikrama year 27.It seems to register the gift of some taxes and one oil crusher to the god Billesvara by Dandanayaka. Further it seem to record that a official named Raviya gifted a village to the deity.

**II. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. అనువాద స్వరూప స్వభావాలను వివరించండి

(లేదా)

అనువాదం శాస్త్రమా? కళా? విశ్లేషించండి

12. అనువాదకుడి లక్షణాలను రాయండి.

(లేదా)

అనువాద సమస్యలను ప్రస్తావిస్తూ పరిష్కార మార్గాలు సూచించండి.

13. వ్యావహరిక భాషోద్యమనేపథ్యాన్ని వివరించండి

(లేదా)

వ్యావహరిక భాషోద్యమానికి గిడుగు వారి కృషిని వివరించండి.

14. అధికారభాషగా తెలుగు అమలును గురించి చర్చించండి

(లేదా)

అధికారభాషను నిర్వచించి, అధికారభాష అవసరాన్ని తెలియజేయండి.

15. ప్రపంచీకరణ నేపథ్యంలో అనువాదాల ప్రాధాన్యాన్ని విశ్లేషించండి.

(లేదా)

అనువాదరంగంలో రాణించడంకోసం విద్యార్థులకవసరమయ్యే భాషానైపుణ్యాల గురించి రాయండి.

## బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

## 6-D తెలుగు-బోధన పద్ధతులు

| పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75 |
|---|---|---|

◆ **అభ్యసన ఫలితాలు:-**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషానైపుణ్యాలను గూర్చి తెలుసుకోవడం ద్వారా భాషాభివృద్ధి
2. మాతృభాషాబోధన ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం
3. తెలుగు సాహిత్య బోధనాపద్ధతులైన పద్య-గద్య-వ్యాకరణాది బోధనల ద్వారా భాషోపాధ్యాయులుగా రాణించగలగడం.
4. పాఠశాల, కళాశాల స్థాయిల్లో ప్రథమభాషగా, ద్వితీయభాషగా తెలుగు బోధనాప్రాధాన్యాన్ని తెలుసుకోగలగడం.
5. సాహిత్య ప్రక్రియల బోధనాపద్ధతులను తెలుసుకోవడం ద్వారా భాషాసాహిత్యాల పట్ల అభిరుచిని పెంచుకోగలగడం,

◆ **పాఠ్య ప్రణాళిక** (మొత్తం పీరియడ్లు - 75; బోధన: 60; శిక్షణ/ఇతరాలు:15)

**యూనిట్-I** భాషానైపుణ్యాలు 10 పీరియడ్లు

భాష-నిర్వచనం, స్వరూప స్వభావాలు; భాషానైపుణ్యాలు-శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం; భాష నైపుణ్యాల ఆచరణలు లక్షణాలు - ప్రాథమిక, మాధ్యమికస్థాయి

**యూనిట్-II** మాతృభాషా బోధన 10 పీరియడ్లు

మాతృభాష భావన, నిర్వచనాలు; మాతృభాషగా తెలుగు బోధన-ఉద్దేశాలు

మాతృభాష బోధన-విలువలు; విషయ ప్రణాళికలు-మాతృభాషగా 'తెలుగు'స్థానం

**యూనిట్-III** మాతృభాషగా తెలుగు-బోధన పద్ధతులు 10 పీరియడ్లు

పద్య బోధనా పద్ధతులు; గద్య బోధనాపద్ధతులు; వ్యాకరణ బోధనాపద్ధతులు; నాటక బోధనా పద్ధతులు

**యూనిట్-IV** మాతృభాషా బోధన-ఆధునికధోరణులు 15 పీరియడ్లు

మాతృభాషాబోధన-ఆధునిక ధోరణులు

ద్వితీయభాషాబోధన-ద్వితీయభాష, భావనలు, అధ్యయనసామగ్రి, బోధనా లక్ష్యాలు, బోధనా పద్ధతులు

**యూనిట్-V** తెలుగులోని వివిధ సాహిత్యప్రక్రియలు-బోధనాలక్ష్యాలు 15 పీరియడ్లు

సాహిత్యం: నిర్వచనం, ప్రయోజనం

సృజనాత్మక సాహిత్యభాష-బోధనాలక్ష్యాలు:

ప్రాచీన కవిత్వ ప్రక్రియలు: పురాణం; ఇతిహాసం, ప్రబంధం, ద్విపద, ఉదాహరణ

ఆధునిక కవిత్వ ప్రక్రియలు: ఖండకావ్యం, వచనకవిత, దీర్ఘకవిత, గజల్, హైకూ-బోధనా లక్ష్యాలు.

◆ **ఆధారగ్రంథాలు/వ్యాసాలు**

1. తెలుగు–బోధన పద్ధతులు – తెలుగు అకాడమీ ప్రచురణ
2. తెలుగు బోధన పద్ధతులు – బి.ఎడ్ పాఠ్యపుస్తకం, తెలుగు అకాడమీ ప్రచురణ
3. తెలుగు భాషా సాహిత్య బోధనాపద్ధతులు– డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
4. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్యకార్యక్రమాలు** (మొత్తం పీరియడ్లు 75, బోధన:60, శిక్షణ/ఇతరాలు:15)

అధ్యాపకులు విద్యార్థులు తప్పనిసరిగా చేయాల్సిన పనులు 10 పీరియడ్లు

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే పాఠశాలలను, విద్యాసంస్థలను సందర్శించడం ద్వారా) తెలుగు భాషాసాహిత్య బోధనాపద్ధతులలో అధ్యాపకులు నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. ఉదా. పద్య బోధన, గద్య బోధన, వ్యాకరణ బోధన, నాటక బోధన, సాహిత్య ప్రక్రియల బోధన మొదలైనవి. విద్యార్థులచేత మాదిరిపాఠ్యాంశాలను బోధించే ప్రయత్నం చేయవచ్చు.
2. విద్యార్థులు:–విద్యార్థులు పైన తెలిపిన భాషాసాహిత్య బోధనాపద్ధతులలో ఏదో ఒక అంశాన్ని, లేదా ఏదైనా ఒక సాహిత్యప్రక్రియను ఎంచుకొని పరిశీలించాలి. ఆ అంశాన్ని బోధించే విధానాన్ని, పాఠ్యాంశబోధనగా తరగతిగదిలో బోధించే పద్ధతిని పేర్కొంటూ, తమ పరిశీలనలను పదిపేజీలకు మించకుండా, స్వీయ దస్తూరీలో, నివేదికను తయారుచేసి, అధ్యాపకుడికి సమర్పించాలి.
3. ఈ క్షేత్రపరిశీలనా నివేదిక (Fieldwork Report) కు 5 అంతర్గత మార్కులు
4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు / తరగతి / క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు**

(1) సంబంధిత రంగంలో నిపుణులచేత శిక్షణ ఇప్పించడం

(2) అసైన్‌మెంట్లు, సెమినార్ల నిర్వహణ

(3) బృందచర్చల ద్వారా వ్యాకరణరీతులపై ఆసక్తిని పెంపొందించడం

◆ **ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

## మాదిరిప్రశ్నాపత్రం

**I. క్రింది వానిలో ఐదింటికి సంగ్రహసమాధానాలు రాయండి ప్రతి ప్రశ్నకు 5 మార్కులు.** 5×5=25 మా.

1. భాషానైపుణ్యాలు
2. భాషణం
3. మాతృభాషా బోధన
4. మాతృభాష–ప్రాధాన్యం
5. వ్యాకరణ బోధన
6. నాటక బోధన
7. ద్వితీయభాషగా తెలుగు
8. మాతృభాషాబోధన–ఆధునిక దృష్టి
9. సాహిత్యం
10. అలంకారం

**II. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. భాషను నిర్వచించి, భాష స్వరూప స్వభావాలను వివరించండి

(లేదా)

భాషానైపుణ్యాలను గురించి వివరించండి.

12. మాతృభాషగా తెలుగు బోధన ఉద్దేశాలను వివరించండి.

(లేదా)

విషయ ప్రణాళిక ప్రాధాన్యాన్ని పేర్కొంటూ, అందులో మాతృభాష 'తెలుగు' స్థానాన్ని నిర్ణయించండి.

13. పద్యబోధన పద్ధతులను వివరించండి

(లేదా)

గద్యబోధనా పద్ధతులను వివరించండి

14. మాతృభాషాబోధనలోని ఆధునిక ధోరణులను గురించి రాయండి.

(లేదా)

ద్వితీయభాషగా తెలుగు బోధనా లక్ష్యాలను వివరించండి.

15. ప్రాచీన తెలుగు కవిత్వ ప్రక్రియల బోధనాలక్ష్యాలను వివరించండి.

(లేదా)

ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియల బోధనాలక్ష్యాలను వివరించండి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-5

## 7-D వాచికాభివృద్ధి

| పీరియడ్లు : 75 | క్రెడిట్లు : 4 | మొత్తం మార్కులు : 75 |
|---|---|---|

◆ **అభ్యసన ఫలితాలు:-**

ఈ నైపుణ్యాభివృద్ధి కోర్సును ముగించాక, విద్యార్థులు క్రింది సామర్థ్యాలను పొందగలరు.

1. భాషానైపుణ్యాల్లో భాషణానికి (వాచికానికి) ఉండే ప్రాధాన్యాన్ని తెలుసుకోవడం
2. భాషా వినియోగ నైపుణ్యరంగాలను గుర్తించడం ద్వారా వాచిక ప్రాధాన్యాన్ని తెలుసుకోగలగడం
3. వాచికాభివృద్ధి ప్రక్రియలను గుర్తించడం ద్వారా వాచికాభివృద్ధి నైపుణ్యాలు పొందడం
4. మాధ్యమాల్లో వాచికభివృద్ధి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోగలగడం
5. ప్రాచీన,ఆధునిక కావ్యపఠనం ద్వారా సాహిత్యాభిరుచిని పొందుతూ, వాచికాభివృద్ధి నైపుణ్యాలను అందుకోగలగడం.

◆ **పాఠ్యప్రణాళిక** (మొత్తం పీరియడ్లు: 75 ; బోధన: 60; శిక్షణ/ ఇతరాలు:15)

**యూనిట్ I** భాషానైపుణ్యాలు-'వాచిక' ప్రాధాన్యత 15 పీరియడ్లు

వాచికం (భాషణం)-లక్షణాలు, స్వరూపం, ప్రయోజనాలు

భాషావినియోగ నైపుణ్యాలు: వాచికరంగం-దైనందిన వ్యవహారాలు; రేడియో, టీవీ, సినిమా, పరిపాలన-ఇతరరంగాలు

**యూనిట్ II** వాచికాభివృద్ధి ప్రక్రియలు 10 పీరియడ్లు

శిశుగేయాలు/అభినయగేయాలు, పద్య పఠనం, కథాకథనం, నాటకీకరణ, ఉక్తరచన (వక్తృత్వశిక్షణ), భాషాక్రీడలు, సారస్వత సమావేశాలు, భాషా విహారయాత్రలు

**యూనిట్ III** వాచికాభివృద్ధి చర్యలు 10 పీరియడ్లు

వాచికాభివృద్ధి: జాతీయాలు, సామెతలు, లోకోక్తుల వినియోగం

వాచికదోషాలు : భావదోషాలు, భాషాదోషాలు, ఉచ్చారణాదోషాలు-నివారణోపాయాలు

**యూనిట్ IV** మాధ్యమాలు-వాచికాభివృద్ధి చర్యలు 15 పీరియడ్లు

ప్రసారమాధ్యమరంగం : రేడియో, టెలివిజన్ సినిమా 'మాధ్యమాల్లో 'వాచికం'-ప్రయోగాలు

సామాజిక మాధ్యమరంగం: ప్రసంగాలు, వీడియోనేపథ్య కథనాలు, వ్యాఖ్యానం(యాంకరింగ్) లలో 'వాచికం'- ప్రయోగాలు

**యూనిట్ V** వాచికం-నైపుణ్యాభివృద్ధి 10 పీరియడ్లు

ఆధునిక కావ్యపఠనం: గుర్రం జాషువా కావ్యశైలి-పాపాయి పద్యాలు (4 పద్యాలు)

(నవమాసములు...., బొటవ్రేల ముల్లోకముల...., గానమాలింపక..., ఊయేల తొట్టి...,)

ఆధునిక గేయ పఠనం: శ్రీశ్రీ రచనాశైలి-ప్రతిజ్ఞ (మహాప్రస్థానం)

సరళ గ్రాంథిక పఠనం: పానుగంటి 'సాక్షి సంఘనిర్మాణము'

ఆధునికవచన పఠనం: అనువాదమంటే? (64వ పుట) రారా 'అనువాద సమస్యలు'- గ్రంథం నుండి

(అనువాదమంటే... సూపును వాళ్ళూ అంతే.)

◆ **ఆధారగ్రంథాలు/వ్యాసాలు**

1. తెలుగు–బోధన పద్ధతులు – తెలుగు ఆకాడమీ ప్రచురణ
2. తెలుగు భాషాసాహిత్య బోధనాపద్ధతులు – డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
3. మాధ్యమాలకు రచన – డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రచురణ
4. వసుచరిత్ర (గిరిక బాల్యం) – రామరాజభూషణుడు
5. ఖండకావ్యములు – గుర్రం జాషువా
6. ప్రతిజ్ఞ – మహాప్రస్థానం – శ్రీరంగం శ్రీనివాసరావు
7. నీతిచంద్రిక (మిత్రలాభము) – చిన్నయసూరి
7. అంతర్జాలం లోని సంబంధిత ఆధారాలు

◆ **సహపాఠ్యకార్యక్రమాలు** 10 పీరియడ్లు

అధ్యాపకులు విద్యార్థులు తప్పనిసరిగా చేయాల్సిన పనులు:

1. అధ్యాపకులు:– విద్యార్థులకు తరగతిగదిలో (అవసరమైతే నిపుణలచేత శిక్షణ ద్వారా) అధ్యాపకులు వాచికాభివృద్ధికి సంబంధించిన నైపుణ్యశిక్షణ ఇవ్వాలి. ఉదా. అభినయగేయాలు, నాటకీకరణ, సారస్వత సమావేశాలు, ప్రసార–సామాజిక మాధ్యమాల్లో వాచికం–లక్షణాలు, వివిధ సాహిత్య ప్రక్రియల్లో వాచికం–లక్షణాలు మొదలైనవి.
2. విద్యార్థులు:– విద్యార్థులు పైన తెలిపిన 'అభినయగేయాలు, నాటకీకరణ, సారస్వత సమావేశాలు, ప్రసార–సామాజిక మాధ్యమాల్లో వాచికం–లక్షణాలు, వివిధ సాహిత్య ప్రక్రియల్లో వాచికం–లక్షణాలు' మొదలైన అంశాల్లో ఏదో ఒక అంశాన్ని అంతర్జాలం ద్వారా ఎన్నుకొని, అందులోని వాచికాన్ని పరిశీలించాలి. తమ పరిశీలనలను క్రోడీకరిస్తూ, వాచికాభివృద్ధి అంశంపై ఒక నివేదికను తయారుచేసి, అధ్యాపకుడికి సమర్పించాలి.
3. ఈ పరిశీలనా నివేదికకు (Fieldwork Report) 5 అంతర్గత మార్కులు ఇవ్వాలి.
4. క్షేత్ర పరిశీలనా నివేదిక (Fieldwork Report) నమూనా:– ఎంపిక చేసుకున్న అంశం శీర్షిక, విద్యార్థి పేరు/తరగతి/క్రమ సంఖ్య తదితర వివరాలు, క్షేత్రపరిశీలనా లక్ష్యాలు, విషయ ప్రణాళిక, విషయ వివరణ, పరిశీలనా ఫలితాలు.

◆ **సూచించబడిన కార్యక్రమాలు:**

(1) సంబంధిత రంగంలో నిపుణులచేత శిక్షణ ఇప్పించడం

(2) అసైన్‌మెంట్లు, సెమినార్ల నిర్వహణ

(3) బృందచర్చల ద్వారా వ్యాకరణరీతులపై ఆసక్తిని పెంపొందించడం

◆ **ప్రశ్నాపత్రనిర్మాణం**

I. మొదటివిభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలు తప్పనిసరిగా ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు సంగ్రహ సమాధానాలు రాయమని అడగాలి. 5×5= 25 మా.

II. రెండో విభాగంలో ప్రతియూనిట్ నుండి రెండు వ్యాస ప్రశ్నలిచ్చి, ఒకదానికి సమాధానం రాయమనాలి. (అంతర్గత ఛాయిస్) 5×10=50 మా.

◆ మాదిరి ప్రశ్నాపత్రం

**I.** క్రింది వానిలో ఐదింటికి సంగ్రహసమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 5 మార్కులు. **5×5=25 మా**

| | |
|---|---|
| 1. వాచికం–లక్షణాలు | 2. వాచికరంగం–భాషావినియోగం |
| 3. భాషాక్రీడలు | 4. సారస్వత సమావేశాలు |
| 5. జాతీయాలు–వాచికాభివృద్ధి | 6. ఉచ్ఛారణా దోషాలు–నివారణ |
| 7. టెలివిజన్‌లో వాచికం | 8. వ్యాఖ్యానం (యాంకరింగ్) లో వాచికం |
| 9. శ్రీశ్రీ | 10. రామరాజభూషణుడు |

**II. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి. ప్రతి ప్రశ్నకు 10 మార్కులు**

11. వాచిక స్వరూపాన్ని వివరిస్తూ, వాచిక ప్రాధాన్యాన్ని గురించి రాయండి.

(లేదా)

వాచికం ఉపయోగించే రంగాలను పేర్కొని, వాటిలో భాషావినియోగ నైపుణ్యాలను ఎలా మెరుగుపరచుకోవాలో తెలపండి.

12. వాచికాభివృద్ధికి ఉపయోగపడే ప్రక్రియలను మూడింటిని వివరించండి.

(లేదా)

'భాషాక్రీడలు, సారస్వతసమావేశాలు, ఉక్తరచన'ల గురించి రాయండి.

13. జాతీయాలు లోలోక్తులు, సామెతల వినియోగంలో వాచికాభివృద్ధి చర్యలను వివరించండి.

(లేదా)

వాచికదోషాలను వివరిస్తూ, నివారణ మార్గాలను తెలపండి.

14. ప్రసారమాధ్యమ రంగాల్లో వాచికాభివృద్ధి క్రమాన్ని వివరించండి.

(లేదా)

సామాజిక మాధ్యమాల్లో వాచికాభివృద్ధి మార్గాలను పేర్కొనండి.

15. పానుగంటి వారి భాషా శైలిని వివరించండి.

(లేదా)

మహాప్రస్థానంలో శ్రీశ్రీ రచనాశైలిని గురించి రాయండి.

## SUBJECT EXPERTS

*Prof. N.V. Krishna Rao,*
Dept of Telugu
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar,
GUNTUR.

*Dr. K.N. Sundareswara Rao,*
Lecturer in Telugu,
Government College for Men (Autonomous),
Kadapa.

ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION

(A Statutory body of the Government of Andhra Pradesh)

3rd,4th&5th floors, Neeladri Towers, Sri Ram Nagar, 6" Battalion Road,

Atmakur (V). Mangalagiri (M), Guntur-522 503, Andhra Pradesh

Web: www.apache.org  Email: acapsche@gmail.com

REVISED SYLLABUS OF SPECIAL TELUGU
UNDER CBCS FRAME WORK WITH EFFECT FROM 2023-2024

SPECIAL TELUGU - MINOR
(1-6 Semesters)
(To be Implemented from 2023-24 Academic Year)

